తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
30 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్‌లకు ఓటర్ అవగాహన కార్యక్రమం
- 40% వికలాంగత్వం ఉన్నవారికి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం
- పోలింగ్ స్టేషన్లో అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటు
- పిడబ్ల్యుడి ఓటర్ల కోసం సాక్ష్యం అనే యాప్‌ని ప్రవేశపెట్టిన ఎన్నికల సంఘం
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 29 (జనం సాక్షి):

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలోని సీనియర్ సిటిజన్‌లు, ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈవీఎంలు వివి ప్లాట్ ల ద్వారా ఓటు వేసే విధానంపై ఈ సందర్భంగా వృద్ధులు ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు అవగాహన కల్పించారు. 40% వికలాంగత్వం నుండి నడవలేని



స్థితిలో ఉన్న వికలాంగులకు, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులకు ఇంటివద్దని ఓటు హక్కును వినియోగించుకుని సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పాటు మెదక్ జిల్లాలోని మెదక్ పార్లమెంటు పరిధిలోకి వచ్చి సంగారెడ్డి పటాన్చెరు నియోజకవర్గం అన్ని పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ఏర్పాటు రాంపుల ఏర్పాటు తాగునీరు ఇతర మౌలిక వసతుల ఏర్పాటు కల్పించినట్లు తెలిపారు. 7

## నిరంజన్ రెడ్డి వ్యూహంతో
# దూసుకుపోతున్న కారు

- అభివృద్ధి ఆగిందని ఆవేదన చెందుతున్న ప్రజలు
- ఎమ్మెల్యే ఎన్నికల్లో లోటు దాటి మెజారిటీ దిశగా బిఅరెస్ అడుగులు



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

కాలచక్రం గిర్రున తిరిగింది ఎమ్మెల్యే ఎన్నికల నాటి పరిస్థితికి నేటి పరిస్థితికి మార్పు చూస్తే ప్రజల చైతన్యం తెలుస్తుంది. నిరాధార ఆరోపణలు, ఓర్వలేక అభివృద్ధి నిరోధకులు నిరంజన్ రెడ్డి ఓటమికి కారణం అయినా నిరాశ చెందకుండా ఓటమి మరుసటిరోజు నుంచే ప్రజల మధ్య తిరుగుతూ కష్ట సుఖాలు తెలుసుకుంటున్న నాయకుణ్ణి నిబద్ధత,చిత్తశుద్ధితో అనూహ్యంగా నిరంజన్ రెడ్డి గ్రాఫ్ అమాంతం పెరిగిపోయిందనడానికి ప్రజల నుంచి వచ్చే ఆదరనే అందుకు కారణం.గారడి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పట్ల నాలుగు నెలల కాలంలో ప్రజల వ్యతిరేకత ఎదుర్కుంటున్నారు. మోసపోయినామని ఎదురొచ్చి మరి అంటున్నారంటే కె.సి.అర్ పర్యటనలలో ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ప్రజలు తండోతండాలుగా తరలివస్తున్నారంటే ప్రజల చైతన్యం తెలుస్తుంది. అధికారం లేనప్పుడు అవకాశవాదులు పార్టీనుంచి వెళ్ళిపోతున్న చిత్తశుద్ధి ఉన్న నాయకులను నియోజకవర్గ వ్యాప్తంగా మోహరించి వాస్తవాలు ప్రజలకు తెలియజేయడంతో నిరంజన్ రెడ్డి రాజకీయ చతురత మొదలైందని చెప్పవచ్చు. రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు స్వయంగా నిరంజన్ రెడ్డి ని కలసి అయ్యా మేము తప్పు చేసాము ఈ ఎన్నికలో మీకు అండగా ఉంటాం అని అంటున్నారు. 7



# ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి

## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లా పోలీసు కార్యలములో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో 12 ఫిర్యాదులను మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీకి వివరించి అర్జిలను సమర్పించారు. అర్జీల స్వీకరించిన ఎస్పీ సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలనీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి ఉద్దెర మాటలు

## మాజీ మంత్రి హరీశ్ రావు

**శివ్వంపేట ఏప్రిల్ 29 (జనం సాక్షి):**

అసెంబ్లీ ఎన్నికలలో గెలిపిస్తే రాష్ట్రాన్ని ఉద్ధరిస్తుందని కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేస్తే ఉద్దెర మాటలు చెపుతున్నారని, ఈ కాంగ్రెస్ పార్టీ వాళ్ళను నమ్మి మనం మోసపోవొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎంపీ ఎన్నికల సందర్బంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి సారథ్యంలో మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అధ్యక్షతన, ఎంపీపీ, జడ్పీటీసీ సహకారంతో శివ్వంపేటలో ఆదివారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈసందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ నాలుగున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని,



ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆయన ఏద్దేవా చేశారు. ఓట్ల కోసం సీఎం దేవుండ్లపై ఓట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారంటీల అమలు చేతకాక కెసిఆర్‌పై తిట్ల పురాణం అందుకున్నారని హరీష్ మండిపడ్డారు. కరెంట్ సక్కగియ్యక మోటార్లు కాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 7లో..

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వర్థిల్లాలి

- మేడే సందర్భంగా ప్రదర్శన సభ జయప్రదం చేయండి
- సిఐటియు ఆఫీసులో మే డే కరపత్రం విడుదల
- సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట ఏప్రిల్ 29 (జనం సాక్షి): మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం, సంక్షేమం కోసం ఎనిమిది గంటల పని విధానం కోసం రాబోయే కాలంలో కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. నేడు సోమవారం సదాశివపేట సిఐటియు ఆఫీసులో మేడే కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886 సంవత్సరం మే 1 అమెరికా చికాగో నగరంలో ఎన్ని గంటల పని విధానం కోరుతూ లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన తీస్తుంటే ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కార్లపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కొంతమంది చనిపోయారు అనేక మందికి గాయాలయ్యాయి అప్పటినుండి ఇప్పటివరకు మే 1న కార్మికులందరూ మేడే ఉత్సాపూరితంగా జరుపుకుంటున్నారు. ఎనిమిది గంటల పని విధానం అప్పటినుండి ప్రపంచం మొత్తం అమలవుతుంది. కానీ నేటి పాలకులు కేంద్ర బిజెపి ప్రభుత్వం మేడే స్ఫూర్తికి విఘాతం కలిగించే ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటలు పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది కార్మికుల కనీస సంక్షేమం లేకుండా చేస్తుంది. యూనియన్లు పెట్టుకొనియ్యకుండా చట్టాలు తెస్తుంది, ఈ నేపథ్యంలో సదాశివపేట పట్టణంలో మేడే సందర్భంగా ప్రదర్శన సభ ఉంటుంది కావున ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పారిశ్రామిక ప్రాంత కార్మికులు అంగన్వాడీ, ఆశ , గ్రామపంచాయతీ కార్మికులు,వివఏ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు ,గ్రామ సేవకులు ,బస్సు డ్రైవర్స్ అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్ గౌడ్ జి శ్రీనివాస్, శ్రీనివాస్, ఏ సబ్, భూషణం తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట ఏప్రిల్ 29 (జనం సాక్షి):** సదాశివపేట పట్టణ మరియు మండలంలో పలు గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీల మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలమదుకుఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. కాంగ్రెస్‌ని తప్ప ప్రజలు వేరే ఏ పార్టీని కూడా నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ పట్నం సుభాష్ రాయిపాడ్ రమేష్ కంది కృష్ణ కౌన్సిలర్ నాగరాజు గుండు రవి వాహెబ్ కడల ఆంజనేయులు సాబెర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## హర్ గావ్ -ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**వనపర్తి జిల్లా ఆత్మకూరు ఏప్రిల్ 29 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చల్లా వంశీ చంద్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అమరచింత మండలంలో నేడు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, టీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ వస్తున్నారు కావున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



**తూప్రాన్ ఏప్రిల్ 29( జనం సాక్షి):** మెదక్ బిఆర్ఎస్ పార్లమెంటు సభ్యుడు వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలంగాణ ఉద్యమ నాయకులు మండే శ్రీనివాస్ తెలిపారు. ఇంటింటి ప్రచారంను ప్రారంభించడానికి మొదటగా తూప్రాన్ మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ హాస్యం నెరవేర్చడానికి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహంకాళి దేవాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా తూప్రాన్‌లో ఈరోజు ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ వెంకట్రామిరెడ్డి గారిని భారీ మెజార్టీ గెలిపిస్తామని అమ్మవారి సాక్షిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి యాసిన్, 15వ వార్డు అధ్యక్షులు బాయికాడ అంజి, చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, చెలిమెలి గణేష్, తలారి శ్రీనివాస్, జక్కపురం శ్రీకాంత్, కటిక నాగరాజ్, బిక్షపతి, రమేష్ చారి, శివశంకర్, సిద్ధిరాంరెడ్డి, దుర్గం భాను, కాశీనాథ్, తదితరులుపాల్గొన్నారు.

# సురేష్ షెట్కార్ హయాంలో జాతీయ రహదారి మంజూరు



**బిఆర్ఎస్, బిజెపి తప్పుడు ప్రచారం మానుకోవాలి**

**ఏఐసిసి స్పోక్స్ పర్సన్ గిరిజ షెట్కార్**

**సంగారెడ్డి ప్రతినిధి, ఎప్రిల్ 29 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ హయాంలో అకోలా నుండి సంగారెడ్డి వరకు నాలుగులైన్ జాతీయ రహదారి 161 మంజూరు అయిందని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ డాక్టర్ గిరిజ షెట్కార్ అన్నారు. సోమవారం నారాయణఖేడ్ లొ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.బీజేపీ, బీఆర్ఎల్ నాయకులు జాతీయ రహదారి 161 వారి హయాంలో మంజూరైంది చెప్పడం సిగ్గుచేటన్నారు. గెజెడ్ తెలియకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. ధరణి పోర్టల్ లో ఇష్టానుసారంగా రాత్రికి, రాత్రి భూములు మార్చేవిధంగా గజెడ్ కాదన్నారు. సురేష్ షెట్కార్ ఎంపీగా ఉన్నపుడు 2011 లో ప్రతిపాదనలు పంపగా 2013 లో సర్వే, మ్యాపింగ్ అన్నతరం గెజెడ్ జరిగిందన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సంస్కారం లేకుండా సురేష్ షెట్కార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి గెలవాలని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని ఓటర్లు తమ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇనాడా ‘చే పాషా టీంకు ప్రశంస పత్రాల అందజేత



**చేర్యాల ఏప్రిల్ 29 (జనం సాక్షి) :** జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈనెల 27 మరియు 28 తేదీలలో కేరళ రాష్ట్రంలోని కొల్లం టౌన్ లో చిల్డ్రన్స్ పార్కు ఆశ్రమంలో జాతీయస్థాయి సెమినారు నిర్వహించారు. తెలంగాణ నుండి సెన్సాయి ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో టీం లోని 8 మంది క్రీడాకారులతో కూడిన కరాటే బృందం అక్కడ విశేష ప్రతిభ కనబరిచి జపాన్ సెన్సాయి మినిస్ట్రీ ఆఫ్ జపాన్ యొక్క ఇన్స్ట్రక్టర్ సెన్సాయి ‘ఇనాడా ‘చే పాషా టీం ప్రశంస పత్రములను అందుకున్నారు. ఇందులో హైదరాబాద్ కు చెందిన జే.నాగరాజు, సిద్దిపేట జిల్లాకు చెందిన చొప్పరి ఎల్లదాసు, విజ్జగిరి ప్రభాకర్, చింతల మల్లేశం, పొన్నబోయిన నవీన్, అలాగే చిల్డ్రన్స్ స్థాయిలో జె.లోకేష్, సిహెచ్ రిషిత్ పాల్గొని విశేష ప్రతిభా కనబరిచి నేషనల్ లెవెల్ సెమినార్ కు చెందిన ప్రశంసా పత్రము అందుకోవడము జరిగిందని తెలంగాణ జపాన్ కరాటే చోటు ఫెడరేషన్ చీఫ్ మరియు టీం కోచ్ ఎంఎస్ పాషా తెలియజేశారు ఈ సందర్భంగా జపాన్ సెన్సాయి నినాడా పాషను అభినందించారు వివిధ రాష్ట్రాల నుండి 600 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొనడం జరిగింది ఇందులో కటా కుమితే కిహన్స్ అడ్వాన్స్ టెక్నిక్స్ అడ్వాన్స్ హైయర్ కటాస్ విభిన్న అంశాల నేర్పించారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదివి రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించిన బండ్ల అఖిల

**కల్వకుర్తి ఏప్రిల్ 29(జనం సాక్షి)**

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం మంగళ పల్లి గ్రామానికి చెందిన బండ్ల అఖిల చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేక మధ్యలోనే చదువు మానేయాలనే ఆలోచనలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సంప్రదించగా వెంటనే తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మాయిని హైదరాబాదులోని ప్రైవేటు కళాశాలలో చదివించారు. ఈరోజు అఖిల అనే అమ్మాయికి ఇంటర్మీడియట్లో 990 మార్కులు సాధించి రాష్ట్రంలోనే మూడవ ర్యాంక్ వచ్చేలా కృషి చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కిఎంతగానో రుణపడి ఉంటామని అఖిల కుటుంబ సభ్యులు తెలిపారు .ఈ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వారి కుటుంబ సభ్యులతో కలిసి బండ్ల అఖిల ను సన్మానించి భవిష్యత్తులో అఖిల చదువుకు సంబంధించిన అంతా ఖర్చుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దాసు, అమనగల్ ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వధువుకు పుస్సే మట్టెలు పంపిణీ

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యాద్ రహీముద్దీన్

**దౌల్తాబాద్ ఏప్రిల్ 29(జనం సాక్షి)**

నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోనే మానవత్వం ఉంటుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యాద్ రహీముద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గల్ మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. వధువు మీనా తల్లి గత ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్య బారినబడి మరణించడం జరిగింది. తల్లి సాలమ్మ కూలి పనులు చేస్తూ జీవనం సాగించేది అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు రహీముద్దీన్ మానవత్వంతో ఆదుకోవడం జరిగింది. మానవత్వంతో పుస్తె మట్టెలు ను అందజేసినందుకు వారి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, నాగరాజు, మల్లేష్, రాజశేఖర్ ,శేఖర్ పాల్గొన్నారు.

## సముద్రాలలో మూర్ఛ వ్యాధితో వ్యక్తి మృతి

**కోహెడ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల సాయిలు వయసు (48) సంవత్సరాలు గత రెండు మూడు రోజుల నుండి గ్రామంలో కనబడకుండా మతిస్థిమితం లేకుండా తిరుగుతూ గ్రామ సరిహద్దు గాండ్లోని కుంట వైపు వెళ్లి మృతి చెందడం జరిగిందని మంగళవారం రోజున గ్రామానికి చెందిన ఒక యువకుడు అటువైపు బహిర్భూమికి వెళ్ళగా శవమై కనబడడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇట్టి సమాచారంతో కోహెడ ఎస్సై సంఘటన స్థలానికి వచ్చి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడారు. మృతుడు సాయిలు భార్య వేల్పుల లక్ష్మి మృతుడి ఆనవాలను గుర్తించి నా భర్తనే అని గుర్తించి పోలీసులకు తెలుపగా వారు ఇచ్చిన ఫిర్యాదుతో కోహెడ ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికీ తరలించారు. గ్రామములో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతుని కుటుంబమును ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# దాసరపల్లి సవారమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థి

**మల్దకల్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

గద్వాల నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మల్దకల్ మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో సవారమ్మ అమ్మ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూపదేళ్లలో కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రతి గ్రామాలు అభివృద్ధి జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే గ్రామంలో సరైన సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి కనిపిస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదు మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ప్రజలకు మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ మీ ముందుకు వస్తున్నారని, పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ.. నేను కూడా నడిగడ్డ వాసిని బహుజన బిడ్డని టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందడం జరిగింది.కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరిగింది.నేను కేసీఆర్ సహకారంతో గురుకుల పాఠశాలలో ఎన్నో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుని తీర్చడం జరిగింది.నన్ను నాగర్ కర్నూల్ అభ్యర్థిగా గెలిపిస్తే ఢిల్లీలో మీ తరపున ప్రశ్నించే గొంతునవుతాను, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల భవిష్యత్తును తీర్చే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.త్వరలోనే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మే 13వ తేదీ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యారెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు వెంకటన్న,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, అజయ్, తూంకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**కృష్ణ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

మండలం గుడెబల్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జోరుగా ప్రచారం ప్రారంభించారు. పలువురు నాయకులు, మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఇటీవల జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో ప్రభుత్వం పరిపాలన తీరుపై ప్రజలకు వివరిస్తామని అందులో భాగంగానే ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని దింతో ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని గ్రహించి ఇతర పార్టీల నుంచి స్వచ్ఛందంగా ప్రజలు నాయకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారందరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. విద్యావంతుడు మేధావి, సమర్థుడు పాలమూరు జిల్లాపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి డాక్టర్ చల్లా వంశీ చందర్ రెడ్డి. గత పాలమూరు జిల్లా నియోజకవర్గంలో వివిధ మండలాలు అభివృద్ధి పనులు చేయక నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. పాలమూరు జిల్లా మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరం పెట్టారని అన్నారు. గత పాలకొల్లు జిల్లా నియోజకవర్గంలో వివిధ మండలాల్లో ఉపాధి అవకాశాలు కల్పించకుండా జిల్లా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో కరువు జిల్లాగా ముద్ర పడిందని అన్నారు. చల్లా గెలుపుతో పాలమూరు జిల్లా మక్తల్ నియోజకవర్గంలో మండలాలు అభివృద్ధి ఖిల్లాగా మారనుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పాలమూరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు పాలమూరు అభివృద్ధి మలుపుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పట్టటం కట్టండి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి డీ.కె.అరుణమ్మ, బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిలను ఓడించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ చల్లా వంశీ చందర్ రెడ్డిని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దామని అన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు,వ్యవసాయ కూలీలు, అన్నదాతలు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు, యువకులు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకిటి లక్ష్మి నారాయణ ఎంపిటిసి, సుందరేష్ బసప్ప,సోమ సంతోష్, బొల్లా మహాదేవ్. చెవిటోళ్ల వెంకటేష్, సి.చిన్న శివరాజ్, బుడ్డపోలా కిట్టు, బొల్లా బాలు, కత్రి నింగప్ప, చెరువుకట్ట బసప్ప, బోయిని అంజప్ప, వాకిటి గోపాల్, కొత్తప్పల్లి తిమ్మప్ప, కర్ణప్ప, మొదూర్ వెంకటేష్, కొత్తపల్లి నాగప్ప, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,





## ఈతవనంకు నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్

**మక్తల్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

మక్తల్ నియోజకవర్గంలోని ఉజ్జెల్లి, బైరంపల్లి, నెరడగం గ్రామ శివారులో ఆదివారం గుర్తు తెలియని దుండగులు ఈతవనంకు నిప్పు పెట్టడంతో సుమారు రెండు వేలకు పైగా ఈత చెట్లు కాలి బూడిదయ్యాయని తక్షణమే నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి గీత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాలామంది గౌడ కులస్తులు తమ జీవనోపాధికి కల్లు అమ్మకంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనతో ఈ ప్రాంతంలోని గౌడ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తక్షణమే ఎక్సైజ్ శాఖాధికారులు ఉక్కు పాదం మోపి దుండగులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కల్లు అమ్ముకొని బతుకుతున్న కల్లు వ్యాపారస్తులకు ఉపాధి కల్పించాలని మహేష్ గౌడ్ అధికారులను, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు నారాయణ గౌడ్, రవి గౌడ్, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## భరత్ ప్రసాద్‌కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు

**కల్వకుర్తి ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలో గాంధీనగర్ 22 వ వార్డులో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ విద్యానగర్ కాలనీలో 12వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నీరు కంటి మంజుల రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని చేయుటకు ప్రజలంతా సహకరించి మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుపై ఓటు వేసి నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్‌కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ నరసింహ, నరేష్ గౌడ్, శ్రీకాంత్, కిరణ్, శివరామకృష్ణ, చింటూ కౌశిక్, శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# 138వ మేడే స్ఫూర్తితో 8 గంటల పని దినానికై పోరాడుదాం

**మక్తల్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం అధిక పని గంటలు తగ్గింపుకై, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించింది. ఈ పోరాటంలో పోలీసుల కాల్పుల్లో ఎంతోమంది కార్మికులు చనిపోయారు. అమరుల నెత్తుటి సాక్షిగా మే 1న మేడే నిర్వహించాలని ప్రపంచ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా జరగబోయే 138వ మే డే స్ఫూర్తితో దేశంలో కార్మిక సమ్మె 8 గంటల పని హక్కులను హరిస్తున్న మోడీ ఫాసిస్టు పాలనను తిప్పి కొట్టాలని పోరాడాలని పిలుపునిచ్చారు. మక్తల్ పట్టణంలోని బజారు హమాలీల దగ్గర మేడేను ఉత్సాహంగా జరపాలని ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్



కిరణ్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలు 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చివేసి మిగతా 15 చట్టాలను పూర్తిగా రద్దు చేశారని అన్నారు. నాలుగు లేబర్ కోర్సులో కార్మిక సమ్మెపై అనేక ఆంక్షలు విధించారని అన్నారు. ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను నాలుగు లేబర్ కోడ్లలో పొందుపరిచారని అన్నారు. ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల పని చేయొచ్చని నిబంధనను తీసుకొచ్చి అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం కల్పించేటట్లు మోడీ గవర్నమెంట్ చేసింది. సెలవు దినాలు లేవు. వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగడం లేదు. కార్మికులకు న్యాయమైన వేతనాలు అందుక, చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగుతున్నారు. కార్మిక వర్గం చైతన్యవంతంగా మే డే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని మోడీ ప్రభుత్వానికి ఫాస్టు పాలనకు చెరమ గీతం పాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, నాగప్ప, రాజు, మోహన్ రెడ్డి, స్మైలబ్, లక్ష్మణ్, అంజి, కార్మికులు హాజరయ్యారు.



## మట్టి నమూనా పరీక్షలపై రైతులు అవగాహన

**మల్దకల్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో సోమవారం రైతులకు మట్టి నమూనా పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ ఖాజా భాష మాట్లాడుతూ రైతుల ద్వారా మట్టిని సేకరించి మట్టి పరీక్ష చేయడం జరిగింది. మట్టి పరీక్ష చేయించడం వలన కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష ఎప్పుడు చేయించాలి, మట్టిని ఎలా చేకరించాలి అనే అంశాలను తెలపడం జరిగింది. మట్టిని పంట లేని సమయంలో అంటే వేసవి కాలంలో చేయించాలి. మట్టిని పొలంలో ఒక్కే దగ్గర నుంచి తీయకూడదని చెట్ల నీడలో ఉన్న మట్టిని తీయకూడదు, తడిగా ఉన్న మట్టినిరాళ్ళ మట్టిని తీయకూడదు పొలం దీర్ఘచతురస్కారం ఉంది అనుకుంటే 4 మూలాలకు మరియు మధ్యలో, 30 సెంటీమీటర్లు లోతులో ఉన్న మట్టిని వి షేప్‌లో త్రవ్వి మట్టిని స్వీకరించాలని, 5 గుంతలలో మట్టిని కలిపి చివరకు 1/2 కేజీ ఒచ్చే వరకు కలిపి టెస్ట్ నకు తీసుకురావాలి. ఇలా మట్టి పరీక్ష చేయడం వలన మన పొలంలో పోషకాలు ఎన్ పికేఎంత శాతంలో ఉన్నాయో తెలుసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో కోరమండల్ కంపెనీ నుంచి రవి శివయాదవ్, నరేందర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కోసం అరుణమ్మ ను గెలిపించండి

**మాగనూరు (జనం సాక్షి):**

పాలమూరు అభివృద్ధి కోసం ఎంపిగా డి కే. అరునమ్మను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కౌ న్సిల్ సభ్యులు కనకరాజ్ అన్నారు మాగనూరు మండలం బై రంపల్లి లో సోమవారం బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి అరుణ మ్మ ను ఎంపిగా గెలిపించి భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యు లక్ష్మణ్, కమల్కాంత్ ,బూత్ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కమల్కాంత్ సైదేశ్ శ్రీహరి, భీమేష్ ,ఉప్పరి శేఖర్, కురువ హనుమంతు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలి

### పోలీసు అధికారులను ఆదేశించిన ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**



పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రీతిరాజ్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 6 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ భార్య భర్తల మధ్య వచ్చే చిన్న చిన్న సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సునితమైనవి గా భావించి వారిని ఫ్యామిలీ కౌన్సిలింగ్ కు పంపి కౌన్సిలింగ్ చేయలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడుతూ అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్ లలో ఇప్పటికే ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా వారికి సూచించారు.



## ఉపాధి హామీ కూలీలకు హామీలు మరచిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం

### శ్రీరంగాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా నాయకులు సోమవారం రోజు జానంపేట మరియు సేరుపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు రైతులకు కలిసి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గురించి వివరించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన టిఆర్ఎస్ పార్టీ గురించి వివరించగా జానంపేట చెరువు దగ్గర పనిచేస్తున్న కూలీలందరూ కూడా రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటు వేసి గెలిపిస్తామని చెప్పారు కార్యక్రమాలలో శ్రీరంగాపూర్ మండలం టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి మరియు మాజీ రైతుబంధు అధ్యక్షుడు గౌడ నాయక్ పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్ కపూర్ మాజీసర్పంచులు సత్యం సాగర్ గొల్లవాల ఆంజనేయులు మరియు టిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి మాధవ రెడ్డి అబ్దుల్ ఖాయం శ్రీనివాసులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సత్యనారాయణ గౌడ్

**వీపనగండ్ల, ఏప్రిల్ 29 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గత పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మైలారం బాలయ్య కుటుంబానికి 10000/- రూ"బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... పేదలకు సహాయం చేస్తూ వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నివేళలా ముందుటామని వారు అన్నారు. ఆర్థిక సహాయం పొందిన వారు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత మౌలాలి, కురుమయ్య, రాజ వర్ధన్ రెడ్డి, దామోదర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మ పై తప్పుడు ప్రచారం సృష్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మక్తల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రాజగౌడ్

**మక్తల్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**



పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థి డీ.కే. అరుణమ్మ జనాదరణ చూసి ఓటమి భయంతో వివిధ వాట్సాప్ మాధ్యమాలలో తప్పుడు ప్రచారానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని మక్తల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రాజగౌడ్ అన్నారు. సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ మక్తల్ నియోజకవర్గం అనేటటువంటి ఒక లెటర్ ప్యాడ్ సృష్టించి చిరునామా అడ్రస్ లేకుండా బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ పైన అసహనం వ్యక్తం చేస్తున్నట్టు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జే.పీ.నడ్డాకి లెటర్ రాస్తున్నట్టు తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. అరుణమ్మని ఎదిరించే ధైర్యం లేక స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మహిళా అని చూడకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడటం పాలమూరు కేంద్రానికి నాలుగు సార్లు రావడం వారి దృష్టికి పార్లమెంట్ సీటు బిజెపికి ప్రతి సర్వేలో సానుకూలంగా వస్తున్న వార్తలను తట్టుకోలేక వివిధ సోషల్ మీడియా మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలను సృష్టిస్తున్నారు. దయచేసి బిజెపి కార్యకర్తలారా అధైర్య పడకుండా సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టి అరుణమ్మ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేయాలని కోరారు.

## బాలిక అనుమానాస్పద మృతిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**మల్దకల్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో 13ఏళ్ళ బాలిక అనుమానస్పద మృతి పై ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన ఈనెల 22న బాలిక ఇందు(13) అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. బాలిక ఇందుమృతిపై అనుమానం ఉందని సోమవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ కు బాలిక తండ్రి నక్క పరుష రాముడు అనుమానితుల పేర్లు రాసి జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశామని పోస్టుమార్టం రిపోర్టు వచ్చాక పూర్తి విచారణ చేస్తామని మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

## చలో జమ్మికుంట బహిరంగ సభను విజయవంతం చేయండి

**కోహెడ ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పాల్గొనున్న పార్లమెంట్ ఎన్నికల బహిరంగ సభను హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజీ కాలేజీ గ్రౌండ్‌లో ఉన్నందున అట్టి బహిరంగ సభకు హాజరు కావాలని పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో కోరారు. పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ వివిధ శాఖల నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 29 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మండల కేంద్రం అయిన శాంతినగర్ లో సోమవారము సూపర్వైజర్ వెంకటేశ్వర ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే ను ఘనంగా నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రుల ముందు పిల్లలు ఆటలు ఆడి, పాటలను పాడించి వారి ప్రతిభను చాటుకున్నారు. అదేవిధంగా 5 సంవత్సరంలు నిండిన పిల్లలకు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేసినట్లు సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఫరీదా, నాగవేణి, లక్ష్మీదేవి, సునీత, శ్రీదేవి, జయలక్ష్మి వీరితోపాటు మండలంలో ఆయా గ్రామాల్లో పనిచేసే అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రత దృష్ట్యా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల ఏప్రిల్ 30 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ప్రజలకు డిహైడ్రేషన్ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఓ ఆర్ ఎస్ పాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, అదేవిధంగా పనికి ఆహార పథకం ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆశ వర్కర్లు అందజేయాలని తెలిపారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు నేలవారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని మరియు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ప్రజలకు తగు జాగ్రత్తలు వివరించాలని సలహాలు సూచనలు తెలియజేస్తూ ఉండాలని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీ నాయకజలు

**నాగల్గిద్ద ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్ర భుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ హాజరయ్యారు. దోమకొండ మండల కేంద్రం నుండి వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ, సురేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

# ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

**శివ్వంపేట ఏప్రిల్ 29 (జనం సాక్షి):**

ప్రజాప్రతినిధులు అధికారులు పరస్పర సహకారం సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి దోహదపడాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలపై, మండల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. రైతులు పంటలు పండిస్తుంటే ప్రభుత్వం సమయానుకూలంగా కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ఏర్పాటు వల్లనే మళ్ళీ దళారుల వ్యవస్థ నడుస్తోందని, ప్రతి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలనీ ఎంపీపీ హరికృష్ణ ఆదేశించారు. ఎండల తీవ్రత మరింత పెరిగిందని, గ్రామాలలో ఉపాధిహామీ పనులు జరిగే చోటకు ఆశవర్కర్లను పంపించి ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వడదెబ్బ తగలకుండా మందులు అందించాలని అధికారులను సూచించారు. మన ఊరు – మన బడి నిధులతో జిల్లాలోనే మొట్టమొదటగా పిల్లుట్ల ప్రాథమిక పాఠశాలను




ప్రారంభించుకోవడం జరిగినదని, దురదృష్టవశత్తు గాలి దుమారానికి పక్కనే ఉన్న మహావృక్షం పాఠశాలపై పడిపోవడం వల్ల ఒక గది పూర్తిగా ధ్వంసం అయిందని, దానికి అధికారులు వెంటనే మారమ్మత్తులు చేపట్టాలని పిఆర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మారిందని సాకు చూపి ఏదోలా వ్యవహారిస్తే మీకే ఇబ్బందులు వస్తాయని సోసైటీ బ్యాంక్ సీఈఓ మధు యాదవ్ కు చురకలంటించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,కొనుగోలు చేసిన వడ్లలో తరుగు పేరిట రైతులను మోసం చేయొద్దని హెచ్చరించారు. అదేవిధంగా ప్రోటోకాల్ విషయంలో కూడా అధికారులు నిబంధనలు పాటించకుంటే సమస్యలలో చిక్కుకుంటారని ఎంపీపీ గుర్తు చేశారు. మంచినీటి సమస్య ఎదుర్కొంటున్న గుండ్లపల్లి గ్రామంలో పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, పోతులబోగూడ గ్రామంలో నల్లాలకు తొలగించిన చెర్రాలను బిగించి, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేసవిలో ఎక్కడైనా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గతంలో జరిగిన 4 జనరల్ బాడీ మీటింగ్ లలో చెప్పిన గాని కొత్తపేటలో త్రి పేజ్ లైన్ వైర్ ను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేయడం లేదని, సమస్య కోసం లైన్ మెన్ కు ఫోన్ చేస్తే రెస్పాన్స్ ఉండదని వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. రూప్లతండాలో కొత్తగా ఇంటి నిర్మాణం చేపడితే అధికారులు అడ్డుకోవడం ఏంటని ఆయన అధికారులపై మండిపడ్డారు. పేదలకు అందించాల్సిన బియ్యం ఇవ్వకుండా అక్రమంగా బియ్యం తరలిస్తు అధికారులకు పట్టుబడి మూడు సార్లు సస్పెండ్ అయిన కొత్తపేట రేషన్ డీలర్ పై అధికారులు చర్యలు చేపట్టాలని వైస్ ఎంపీపీ అన్నారు. రేషన్ డీలర్ కు మళ్ళీ ఆర్డర్ ఇవ్వడంపై అధికారులపై ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీడీఓ నాగేశ్వర్, డీఈఈ కిషన్, కో ఆప్షన్ మెంబర్ లాయక్, ఏఈలు స్వామిదాస్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించండి

**బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు , వైస్ ఎంపీపీ వెంకటాచారి**

**బాలానగర్ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు , వైస్ ఎంపీపీ వెంకటాచారి లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దరేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధపు మాటలకు మోసపోయి ఓటు వేశామని, ఈరోజు ఎందుకు ఓటు వేశామని ప్రజలు బాధపడుతున్నారని, మళ్లీ ప్రజలు కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు .ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా ప్రజలను, రైతులను పట్టించుకో కుండా కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికలపై మాత్రమే దృష్టి సారించిందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్, మండల నాయకులు జగన్ నాయక్,



మండల యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**తూప్రాన్ ఏప్రిల్ 29(జనం సాక్షి):**

మెదక్ బిఆర్ఎస్ పార్లమెంటు సభ్యుడు వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలంగాణ ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్ తెలిపారు ఇంటింటి ప్రచారం ను ప్రారంభించడానికి మొదటగా తూప్రాన్ మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నెరవేర్చుడానికి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహంకాళి దేవాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా తూప్రాన్లో ఈరోజు ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఐదవ వార్డు ఆరో వార్డుల ప్రచారం నిర్వహించారు మెదక్ ఎంపీ వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీ గెలిపిస్తామని అమ్మవారి సాక్షిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి యాసిన్, 15వ వార్డు అధ్యక్షులు బాయికాడ అంజి, చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, చెలిమెలి గణేష్, తలారి శ్రీనివాస్, జక్కపురం శ్రీకాంత్, కటిక నాగరాజ్, బిక్షపతి, రమేష్ చారి, శివశంకర్, సిద్ధిరాంరెడ్డి, దుర్గం భాను, కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రేట్రా పాకేట్స్ మద్యం పట్టివేత

**కృష్ణ ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చేగుంటా చెక్ పోస్ట్ వద్ద సోమవారం, పోలీసులు, కేంద్ర సాయుధ బలగాల (ఐటి బిపి) క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా సైదపూర్ నుండి కున్సికు వెళుతున్న బాదల అశోక్ తం/తిమ్మప్ప కున్సీ గ్రామానికి చెందిన వ్యక్తి నడుచుకుంటూ 150 జాతీయ రహదారి పైన వస్తుండగా అనుమానాస్పద రావడంతో తనిఖీ చేయగా 14 టెట్రా ప్యాకెట్స్, మొత్తం (1.26 లీటర్స్)1260 ఎమ్.ఎల్ నాన్ డ్యూటీ పెడ్ లిక్కర్, పట్టుకోవడం జరిగింది అట్టి మద్యం, నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్ కు పంపించడం జరిగుతుందని . కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయలు, మరియు మద్యం, బంగారం, తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్,కానిస్టేబుల్ రాజశేఖర్, పీసీ శ్రీనివాస్, (ఐటి బిపి) సాయుధ బలగాలు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లాలో విజయవంతమైన ఓటరు శోభాయాత్ర

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు చేపడుతున్న స్వీప్ యాక్టివిటీ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం సబ్బండ వర్గాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, కళాకారులతో వనపర్తి జిల్లాలో సాయంత్రం వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ అత్యంత విజయవంతంగా పూర్తి అయ్యింది. ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం, ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం, ఇందిరా పార్కు ఇలా మూడు దిక్కుల నుండి వేలాదిగా తరలి వచ్చిన సబ్బండ



వర్గాల ప్రజలు ప్లకార్డులు, మేము ఖచ్చితంగా ఓటు వేస్తాం అనే నినాదాలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందుకు గుమికూడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఓటరు స్లిప్ ఇంటింటికీ వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. తన ఓటు ఎక్కడ ఉంది, ఏ ఏరియాలో ఉంది అనే వివరాలు స్లిప్ లో ఉంటుందని అది తెలుసుకొని నవ ఓటర్లు, మహిళలు, దివ్యంగులూ, వయసు పైబడిన వారితో సహా ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే సి.విజిల్ యాప్ లేదా 1950 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ మే 13న జిల్లాలోని ప్రతి ఓటరు తన ఓటును నిర్భయంగా తనకు నచ్చిన అభ్యర్థికి వేయాలని కానీ ఖచ్చితంగా ఓటు వేయాలని కోరారు. అదనపు కలెక్టర్ యం. నగేష్, స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, కవులు, కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి సమక్షంలో స్వంత గూటికి ఆది శ్రీనివాస్



**1988నుంచి రాజకీయ అరంగ్రేటం ప్రారంభం**

**చేర్యాల ఎప్రిల్ 29 (జనం సాక్షి):**

చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామ తాజా, మాజీ సర్పంచ్ ఆది శ్రీనివాస్ స్వంత గూటికి చేరుకున్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. 1988లో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో అప్పటి తాలూకా కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మల్లారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ నిర్వహించిన అనేక పోరాటాల్లో పాల్గొని క్రియాశీలకంగా పని చేవారు. 1995లో ఈప్రాంత బీసీ నేత మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొన్నాల లక్ష్మయ్య మంత్రిగా ఉన్న సమయంలో ప్రధాన అనుచరుడిగా ఉంటూ ఈ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఎన్నో కేసులు, నిర్బంధాలకు గురయ్యాడు. నిర్బంధాలు లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ గడ్డుకాల పరిస్థితులు ఉన్నప్పటికీ కష్టనష్టాలను భరిస్తూ పనిచేశారు. 2014 నుంచి 2018 వరకు కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా, 2018 నుంచి 2023వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పని చేశారు. 2006 నుండి 2012వరకు మొదటి సారి సర్పంచ్ గా, 2013లో సర్పంచ్ గా పోటీ చేసి కొద్ది ఓట్లతో ఓటమి చెందారు. 2018లో సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధించారు. సర్పంచిగా కొనసాగుతూనే 2019లో కాంగ్రెస్ పార్టీ చేర్యాల జడ్పీటీసీ గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2023 నవంబర్ 27న శాసనసభ ఎన్నికల్లో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేర్యాల పర్యటన నేపథ్యంలో అప్పటికే బీఆర్ఎస్ లో చేరిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్వయంగా ఆది శీనివాస్ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ లో చేరాలని బలవంతం చేయడంతోనే తప్పని పరిస్థితుల్లో పార్టీ మారాల్సి వచ్చిందని అన్నారు. తమకు రాజకీయ జీవితం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పట్ల చిత్తశుద్ధితో పార్టీ నియమ నిబంధనలను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తమ వంతు శాయ శక్తులా కృషి చేస్తానని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులది కీలకపాత్ర

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 29 (జనం సాక్షి):-




పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సెక్టోరియల్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో సజావుగా నిర్వహించడంలో సెక్టార్ల అధికారులు కీలక వ్యక్తులు అన్నారు. తమ విధులను సమర్థవంతంగా పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు నిబద్ధతతో సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. సెక్టోరియల్ అధికారి తమ పరిధిలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పనతో పాటు ఈవీఎంలు పాట్లు హ్యాండ్ బుక్ పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం మాకు పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకొని ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజా రాణి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవలలో పాల్గొన్న మంత్రి దామోదర్


**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 29 జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తక్కెడపల్లి, పోల్కంపల్లి గ్రామాలలో నిర్వహించిన బీరప్ప, మల్లన్న జాతర ఉత్సవలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆయన వెంట ఉత్సవాల నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

# బిజెపిలో చేరికలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 29(జనం సాక్షి)**




సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలోని గిరిజన యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. జహీరాబాద్ పార్లమెంట్ అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం పాల్వంచ గ్రామంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వారికి గోదావరి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్టి మోర్చా మాజీ అధ్యక్షులు రవీంద్రనాథ్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి ఉద్దెర మాటలు

**మొదటి పేజీ తరువాయి..**

. సీఎంగా కెసిఆర్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తే రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో కరెంట్ సక్కగియ్యక రైతుల బోరు మోటార్లు కాలిపోతున్నాయని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అన్నదాతలు పండించిన వడ్లను కొనమంటే 6 కిలోల తరుగు అడుగుతున్నారని ఆయన మండిపడ్డారు. క్వింటాలు వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు 5 వందలు బోనస్ అందిస్తామని చెప్పి రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేసిందని ఆయన దుయ్యబట్టారు. పేదల భూములు గుంజుకున్నోళ్లు కాంగ్రెస్ లోకి పోయిండ్రు పేదల భూములు గుంజుకున్నోళ్లు, అక్రమ మట్టి అమ్ముకున్నోళ్లు, బియ్యం దందా చేసినోళ్లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారని కానీ కడిగిన ముత్యాల్లాంటి, నీకార్సయిన కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని, బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమనీ జోస్యం చెప్పారు. శివ్వంపేట గడ్డ రాజకీయంగా చైతన్యవంతమైన గడ్డ అని పార్లమెంట్ ఎన్నికలలో వెంకట్రామిరెడ్డిని కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ రోడ్ షో లో ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రగౌడ్,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి రాజశేఖర్ గౌడ్, యువత అధ్యక్షులు పవన్ గుప్త, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామకమిటీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# నిరంజన్ రెడ్డి వ్యూహంతో దూసుకుపోతున్న కారు

**మొదటి పేజీ తరువాయి..**

వనపర్తి పట్టణములో రోడ్ల విస్తరణ, బైపాస్ రోడ్డు, ఐటి టవర్,సమీకృత మార్కెట్ యార్డు,కూరగాయలు మార్కెట్,టౌన్ హాల్,మహిళా అగ్రికల్చర్ కళాశాల వంటి అభివృద్ధి పనులు ఆగిపోయాయని రైతుల పంటలు ఎండిపోయి పశువులకు మేత వేసే కాలం వచ్చిందని రైతు బంధు,ఋణ మాఫీ,రైతు భీమా,ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500బోనస్ గోవిందా అని మహిళలకు2500రూపాయల హామీ,గ్యాస్ సిలిండర్ ధర,కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, యువ మహిళలకు స్కూటీలు, బతుకమ్మ చీరలు, కెసిఆర్ కిట్టు గోవిందా అని యువత నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్, స్వయం ఉపాధి కోర్సులు గోవిందా అని మదనపడి మళ్ళీ మా నిరంజనుడు కావాలి అని కోరుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బి.ఆర్.యస్ పార్టీకి అండగా నిలిచి ఓడిన నిరంజనుని గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. నియోజకవ్యాప్తంగా నిరంజన్ రెడ్డి ఎక్కడికి వెళ్ళినా బి.ఆర్. ఎస్ శ్రేణులు ఎక్కడికి వెళ్ళినా జననిరాజనమే మార్పుకు సంకేతం.ఈ ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షం నిలుస్తారో అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

**మొదటి పేజీ తరువాయి..**

80 సంవత్సరాలు పైబడిన నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్లకు ఇంటివద్దని ఓటు హక్కు వినియోగించుకునేలా ఆయా వారి ఆయా పోలింగ్ స్టేషన్లో బిఎల్వోలు నిర్ణయిత ప్రొఫార్మాలు ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారన్నారు. పిడబ్ల్యుడి ఓటర్ల కోసం ఎన్నికల సంఘం సాక్ష్యం అనే ఆప్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఓటు హక్కు వినియోగం కోసం దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి డబ్ల్యు, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అఖిలేష్ రెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్లో ట్రాన్స్జెండర్లు వికలాంగులు పాల్గొన్నారు.